సురేష్ పిక్చర్స్

K. Venkateshwar Rao.
Alleindesat-Kamal.
D/10-7-1965.

ప్రతిజ్ఞాపాలన



దర్శకత్వం
సి.యస్.రావు

నిర్మాత
D.రామానాయుడు

విజయ
రిలీజ్

1965

సురేష్ పిక్చర్స్ వారి

ప్రతిజ్ఞాపాలన

కథాసంగ్రహం

మానవుల ఈతి బాధలు, కష్టనిష్ఠూరాలు నారదుని వల్ల విన్న బ్రహ్మదేవుడు విచారించి, వీరస్వర్గమలంకరించిన శత్రుంజయుడే ఈ సమస్య పరిష్కరించగల సమర్థుడని నిర్ణయించి, అతనిని రావించి, అజేయమైన చంద్రాయుధం ప్రసాదించి, భూలోక ధర్మసంస్థాపనకు ప్రత్యేక నియంతగా దీవించి పంపించాడు.

శత్రుంజయుడు భూలోకంలో 'రాజశేఖరుడై' జన్మించి యజ్ఞ యాగాదులతో దేవతలను మెప్పించి, వారి సహకారాన్ని పొందాడు. ప్రజలకు వారి వారి విధ్యుక్త ధర్మాలు ఆదేశించాడు. అన్యలోకవాసులు భూలోకంలో ఉండరాదని, తన ఆజ్ఞ మీరిన వారిని కఠినంగా శిక్షిస్తానని శాసించాడు. రాజశేఖరుడి శాసనానికి భయపడి యక్షులు, నాగులు, గంధర్వులు మొదలగు ఇతరలోకవాసులందరూ భూలోకాన్ని విడిచి వెళ్ళిపోయారు. నాటినుంచి భూలోకంలో ధర్మం నాలుగు పాదాల నడుస్తున్నది.

యక్ష కాపాలికుడైన అరిందముడు, యక్ష రాకుమారి చంద్రకళకే సంక్రమించవలసిన అనర్ఘ నిధిని, తానుపొందాలని తాపత్రయ పడుతున్నాడు. చంద్రకళ అతని ప్రేమ నిరాకరించటంచేత నవకపాల మాలికా వ్రతం ప్రారంభించాడు. తొమ్మిదవ కపాలం కోసం వెళ్ళిన అతనిబంటు కుంభుడు వట్టిచేతులతో తిరిగొచ్చాడు. అరిందముని శిష్యురాలు తవర తాను తెస్తానని బయలుదేరింది.

రాజశేఖర గురుకుమారుని తవర మాయోపాయంతో పాము చేత కరిపించి, బాలుణ్ణి తీసుకు వెళ్ళి అరిందమునికి సమర్పించింది. విషలిప్తమైన బాలక శరీరం దేవీపూజకు పనికిరాదని, శుద్ధిచేయటానికి నాగరాకుమారి అనంగమోహిన్ని తీసుకురమ్మని కుంభుడు పంపించాడు. గురుకుమారుని అకాల మరణము, మృతకళేబరం కూడా మాయం కావటం అన్యలోకవాసుల అత్యాచారమని ఆగ్రహించి, బాలుని తెచ్చేవరకు రాజధానిలో కాలుపెట్టనని 'ప్రతిజ్ఞ' చేసి రాజశేఖరుడు బయిలుదేరాడు.

కుంభుడు అనంగమోహిన్ని అపహరించి తెస్తూండగా, భూలోకపు సరిహద్దులమీద, ఆమె ఆక్రందనలు విని రాజశేఖరుడు ఆమెను రక్షించాడు. ఓడిపోయిన కుంభుడు ఎలుగుబంటై తిరిగి వచ్చాడు. రాజశేఖరుడు

ఎలుగుబంటితో పోరాడి వచ్చేలోగా విమానంలో విహరిస్తున్న చంద్రకళ సోదరుడు మణిగ్రీవుడు, అతని చెలికాడు జలంధరుడు ఒంటరిగా వున్న అనంగ మోహిన్ని చూచి బలాత్కారంగా తమ విమానంలో ఎక్కించుకు వెళ్ళారు. తిరిగి వచ్చిన రాజశేఖరుడికి ఆమె కనిపించలేదు. ఆమె ఉంగరం మాత్రం దొరికింది. రాజశేఖరుడు బయలుదేరి యక్షలోకంలో, చంద్రకళ ఉద్యానవనంలో ఆమెను కలుసుకున్నాడు. ఆమె వల్ల అరిందముని వివరాలు తెలుసుకొని, అతని నివాసానికి బయలు దేరాడు.

తమ కోరిక చెల్లించమని మణిగ్రీవ జలంధరులు అనంగమోహిన్ని బలవంతం చేసారు. ఆమె తెలివిగా ఇద్దరి మధ్య మిత్రభేదం కల్పించింది. మణిగ్రీవుడు జలంధరుని ఓడించి, అనంగమోహిన్ని విమానంలో ఎక్కించుకొని బయలుదేరాడు.

మణిగ్రీవుని కొట్టి అనంగమోహిన్ని అపహరించి, శవర అరిందమునికి అప్పగించింది. అరిందముడు ఆమె హారం తీసుకొని, ఆమెను బంధించమనిచెప్పి భైరవీ ఆలయానికి బయలు దేరాడు. రాజశేఖరుడు అప్పటికే కావలి శక్తులను సంహరించి ఆలయంలో ప్రవేశించి, పెట్టెలో ఉన్న బాలునితో బయలుదేర బోతున్నాడు. అరిందముడు అడ్డుపడ్డాడు. రాజశేఖరుడు అరిందముని సంహరించి పెట్టె తీసుకొని బయటకు వచ్చాడు.

మృతసంజీవిని వలన అరిందముడు పునర్జీవితుడైనాడు. రాజశేఖరుని పట్టితెమ్మని కుంభుని పంపించాడు. రాజశేఖరుడు కుంభుని మాయలు ఛేదించి వచ్చేలోగా పెట్టెలోని బాలుడు మాయమైనాడు. రాజశేఖరుడు భైరవీ ఆలయానికి వెళ్ళి, ఆత్మహత్యకు ఉద్యమించగా, దేవి ప్రసన్నయై అనంగమోహిని ఉంగరమే మృతసంజీవిని అని-దాని ప్రభావం వల్ల అరిందముడు, బాలుడు బ్రతికారని - తూర్పుదిశగా వెళ్ళితే బాలుడు లభిస్తాడని ఆదేశించింది. బయలుదేరిన రాజశేఖరుడు బందీయై వున్న అనంగమోహిన్ని విడిపించి, ఉంగరం ఇచ్చి నాగలోకానికి పంపించాడు.

అనంగమోహిన్ని రాజశేఖరుడే విడిపించి ఉంటాడని, అతడు చంద్రకళను పెళ్ళాడితే మొదటికే మోసమని శవర సలహా ఇచ్చింది. అరిందముడు చంద్రభేతాళుని ఆవాహనచేసి చంద్రకళను తెప్పించాడు. ఆ పరిసరాలలోనే తిరిగే రాజశేఖరుడు చంద్రకళ ఆక్రందనలు విని, ఆమెను రక్షించడానికి వెళ్ళాడు. అరిందముని మాయాశక్తులన్నిటిని జయించి, శవరను ఒక చెట్టుకు బంధించి, చంద్రకళతో బయలుదేరి ఆమెను వెతుకుతూ వచ్చిన సైనికులకు ఆమెను అప్పగించి- తాను బాలుని వెతుక్కుంటూ తూర్పు దిశగా బయలు దేరాడు.

మణిగ్రీవ జలంధరులు మళ్ళీ స్నేహితులయ్యారు. వారికి విమానంవద్ద బాలుడు కనిపించాడు. యక్షలోకం లో మానవుడు ఉండరాదని, వారు బాలుణ్ణి కాంచన కూటం మీద వదిలి ఇల్లు చేరేసరికి చంద్రకళ కనిపించని కంగారులో తండ్రి వారిని నానా మాటలు అన్నాడు. అంతలోనే సైనికులు చంద్రకళను తీసుకువచ్చారు. చంద్రకళ ద్వారా రాజశేఖరుని ఉపకారము, బాలుని వృత్తాంతము విని–మణిగ్రీవుడు బాలునికోసం బయలుదేరి తవరను విడిపించాడు. చంద్రకళకు వెంటనే వివాహం చేస్తే అరిందమునివల్ల బాధ ఉండదని తవర చెప్పింది. ఈ విషయం తండ్రితో చెప్పాడు. తండ్రి వెంటనే "స్వయంవరం" నిశ్చయించాడు. అరిందముడు మాయోపాయంతో రాజశేఖరుని చంద్రాయుధం అపహరించిరాజశేఖరుని సంహరించాడు. చంద్రకళ రాజశేఖరుని కోసం వాపోవుచున్నది. ఈ సంగతి తెలుసుకొన్న తల్లి రాజశేఖరుని వెతుక్కొని స్వయంవరానికి తీసుకురమ్మని మణిగ్రీవుడిని పంపించింది.

అనంగమోహిని మృతసంజీవినితో రాజశేఖరుని బ్రతికించి అతనిని కాంచన కూటం వెళ్ళమని చెప్పింది. కాంచన కూటంమీద భయంకరమైన సంగీతం విన్న బాలుడు, రాజశేఖరుడు హేమసౌధంలో యక్షనిధిపై పడిపోయారు. రాజశేఖరుడు యక్షనిధికి కావలివున్న దయ్యాలకు శాపవిముక్తి చేసి, వారివల్ల అదృశ్య గుళిక, కామరూప గుళిక పొందాడు. చంద్రకళ ఆపదలో వున్నదని విని, అనంగమోహిన్ని రప్పించి బాలుని ఆమెకు అప్పగించి తానుబయలు దేరాడు.

ఆ రోజు చంద్రకళ స్వయంవరం. రాజశేఖరుడి రూపంలో అరిందముడు వచ్చాడన్న వార్త విని చంద్రకళ ఆత్మహత్య చేసుకోబోతుంది. సమయానికి రాజశేఖరుడువచ్చి ఆమెను రక్షించాడు. సంతోషంతో చంద్రకళ స్వయంవరమండపంలో పూలమాలతో ప్రవేశించింది. కత్తికి మాల వేస్తానని మాయారాజశేఖరుని చంద్రాయుధం తీసుకొని చంద్రకళ రాజశేఖరుడుగా మారింది. అరిందముడు భయపడి తన మందిరానికి పారిపోయాడు. కుంభుడు అనంగ మోహిన్ని, బాలుణ్ణితెచ్చి అరిందమునికి అప్పగించాడు. సమయం మించలేదని బలికి ఏర్పాట్లుచేయమని ఆజ్ఞాపించి–రాజశేఖరుడు రాకుండా కాపాలిక శక్తులను కాపలా ఉంచాడు. బలి జరగకుండా అడ్డుపడిన అనంగమోహిని తీవ్రంగా గాయపడింది.

అనంగమోహిని ఏమైంది ?
రాజశేఖరుడు బాలుణ్ణి ఎలా రక్షించాడు ?
ఎలా "ప్రతిజ్ఞాపాలన"చేశాడు ?
జవాబుగా వెండి తెరపై చూడండి !

పాటలు

పాట నెం. 1

రచన : ఆరుద్ర   పాడినవారు : సుశీల_లత

– చంద్రకళ –

చంద్ర: రామ చిలుక తెలుపవే ప్రేమ ఏమిటో
అనురాగమో పరాగమో అదేమి లోకమో
కలలో ఒక అందగాడు కన్ను కలిపి నవ్వెనే
కనుకలుపగ నా వన్నెలు కడలి పొంగులాయనే
కన్నె మనసు పొంగించిన వెన్నెల రాజెవ్వరే ॥రామ॥

చిలుక: భామరో! తగెవ్వరా వరించు నాధుడే

చంద్ర: ఒక చోటను నిలువలేను ఒంటరిగా వుండలేను
ఊహాలోని చెలికాని ఊసులాడి వేగలేను
జాబిలితో యీ తారక జత గూడుట ఎన్నడే

చిలుక: భామరో! నీ నోములు ఫలించునప్పుడే ॥రామ॥

పాట నెం. 2

రచన : దాశరథి   పాడినవారు : యల్. ఆర్. ఈశ్వరి & బృందం

అనంగమోహిని & చెలులు

మోహిని: గాలిలోనా పైటచెంగు గంతులేసే నెందుకో
పైటతోటే పడచు మనసు పరుగుతీసే నెందుకో

చెలులు: వన్నెల చెలి వయ్యారపు సఖి
వసంతము నిన్నే వరించెనులే

మోహిని: వెనుక ఎవరో నడచి నటుల
ఉలికి పడుట ఎందుకో

చెలులు: అందుకే...

మోహిని: తిరిగి చూసి ఎవరు లేరని
కలత చెందుట ఎందుకో

చెలులు: అందుకే... అందుకే... అందుకే ॥గాలి॥

మోహిని: మనసులోన మనిషి ఎవరో
మెదులుతున్నాడు ఎందుకో
ఎన్న డెరుగని వింత కోరిక
కలుగుచున్నది ఎందుకో

చెలులు: అందుకే... అందుకే... అందుకే ॥గాలి॥

పాట నెం. 3

రచన: సముద్రాల జూనియర్

పాడినవారు: మాధవపెద్ది & వెంకట్రావు

మణిగ్రీవ జలంధరుల పద్యం

మణి : ప్రేమ దంచేస్తోంది ప్రేమ ముంచేస్తోంది
చేయూతగా వచ్చి చేదుకోవె

జలం : వలపులే వానలై వరద వచ్చేస్తోంది
ఆనకట్టై వచ్చి ఆదుకోవె

మణి : చూశాను ఆశతో చూశాను మంచిగా
సుడిగాలినై వచ్చి చుట్టుకోందు

జలం : ఇష్టమైనా నీకు కష్టమైనా సరే
చెటుకు బెరడులా పట్టుకోందు

మణి : ప్రేయసీ ఉండలేనింక ప్రేమపట్టు
ఏకటాకిని ఢీకొనుచే

జలం : తథాస్తు!

మణి : ఒకటి — రెండు — మూడు

జలం : ఇకపైన ఓపలేను

మణి : అపవోయ్ ఇక — హా సఖీ! హాయ్ హాయ్

పాట నెం. 4

రచన: ఆరుద్ర

పాడినవారు: ఘంటసాల – సుశీల

రాజశేఖర్ – చంద్రకళ

చంద్ర : ఆడపిల్ల మగవాడు కలసినప్పుడు
అనుకొనే మాటలు రెండే రెండు

రాజ : లేడి కనులు లేత మనసు కలసినప్పుడు
పాడుకొనే పాటా ఒకటే ఒకటి ||ఆడ||

చంద్ర : చందమామా చల్లగాలి నవ్వినప్పుడు
కంపలించే హృదయాలు రెండూ ఒకటి

రాజ : ఎర్రపెదవి సోగ చెక్కిలి చేరినప్పుడు
ఎద లోపలి ఆనందం ఒకటే ఒకటి
కోరవయసు ఓరచూపు కురిసినప్పుడు
కోరదగిన అనుభవము ఒకటే ఒకటి

చంద్ర : పులకరించే ప్రేమ విరిపి పూచినప్పుడు
గిలిగింతలు లెక్కిస్తే [illegible] కోటి ||[illegible]||

పాట నెం. 5

రచన : ఆరుద్ర

పాడినవారు : ఘంటసాల — సుశీల

రాజశేఖర్ — చంద్రకళ

చంద్ర : తలచుకొంటే మేను పులకరించేను
తమకు తామే కనులు కలలు గాంచేను

రాజ : తలచుకొంటే మేను పులకరించేను
తనకు తానే చెలియ నన్ను చేరేను !

చంద్ర : ప్రియుని నూటిగ చూడ బిడియమయ్యేను

రాజ : చూడకుంటే మనసు ఎటుల నిలిచేను

చంద్ర : చెలుడు గుసగుసలాడ సిగ్గు కలిగేను

రాజ : సిగ్గుపడితే వలపు చిగురు తొడిగేను

చంద్ర : చేయి సోకిన గుండె ఝల్లుమనియేను

రాజ : ఝల్లుమని ఆ పిదప చల్లనయ్యేను

చంద్ర : చలువ వెన్నెల వేడి గాడుపయ్యేను

రాజ : మీరుల మాటలవల్ల మంచు కురిసేను

చంద్ర : చెలుని మాటలలోన మధువు చిందేను

రాజ : పలుకు తేనెలు గ్రోల మైకమయ్యేను

చంద్ర : సోలి తడబడి ఎడద — ఊయలూగేను

రాజ : పడతి ! కాంతుని భుజము పానుపయ్యేను

రాజ-చంద్ర : తలచుకొంటే మేను పులకరించేను
తనివితీరగ ప్రేమ తానె పండేను

పాట నెం. 6

రచన : కొసరాజు

పాడినవారు : మాధవపెద్ది & పిఠాపురం

మణిగ్రీవుడు — జలంధరుడు

మణి : చక చక ఝుం ఝుం
జయం మందిరా సంగడీ

జలం : వట్టి చేతులతో తిరిగొస్తే వన
సిగ్గు చితుకురా లంగడీ

మణి : తార రార రం పం రార రార రం
దేవలోకమున పుట్టిన వాళ్ళం
దేవేంద్రుడికీ దగ్గర వాళ్ళం
జలం : ఆడదానికై అవస్థ పడి పడి
కోడ్డై కూసిన కోవవాళ్ళం ॥చక॥
మణి : భూలోకాన్ని గాలిస్తాం
భువరోకమును జల్లిస్తాం
జలం : పిలకజుట్టు వాడగ పడుదాకా
పాతాళాన్ని తవ్వి చూస్తాం ॥చక॥
మణి : అక్కడ చక్కని చుక్కలు వుంటే
అప్పటి కప్పుడు ఏం జేస్తాం
జలం : వచ్చిన సంగతి అవతల బెట్టి
చెప్పరుండా పై చెయ్యి వేస్తాం ॥చక॥
మణి : పక్కన వున్నా మగ పురుగులు మన
పని బట్టిస్తే ఏమవుతాం
జలం : యక్షుల మాటను పక్షులాగా
ఎగిరి స్వర్గమున కూలబడతాం ॥చక॥
ఇద్దరు : తార రార రం పం రార రార రం

పాట నెం. 7

రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : జానకి

అనంగమోహిని

కనులలో ఏవేవో కలలు కదలాడెనే
కలలలో ఏవేవో గిలిగింతలాయెనే
చెలియా ! చెలియా వినవేమే
కనులేమనెనో కలలేమనెనో
మన సే మాయెనో ...
పండు వెన్నెలలోన పందిరి నిలిచె
పందిరిలోనే పానుపు పిలిచె
పానుపుపై రాజు పవళించినాడే ॥చెలియా॥
మువ్వలు లోలోన సవ్వడి చేసె
యవ్వన మాపైన రివ్వున లేచె
కౌగిలిలో నన్ను కరగించినాడే
కలలోని నారాజు కనిపించడాయె ॥చెలియా॥

పాట నెం. 8

రచన :
సముద్రాల జూనియర్

పాడినవారు :
సుశీల & బృందం

నిజమాడుటయే నిష్ఠూరమురా
నిర్దోషుల రక్షణ నీవేరా
రగిలే బ్రతుకు వెన్నెల కాయా
యిటు రారా వేగమే మగరాయా

అతివల బ్రతుకే ఒక పాపమురా
మా అందవికారము శాపమురా
ఆనందమునే మేమెరుగమురా
మా ఆపద బాపగ ఇటు రారా

రమణీ మణులే రమ్మని పిలువా
యిటు రావేలా యిది మగతనమా
రతి రాజసమా యిది రాజసమా
రక్షించుట ధీరుల తీరుసుమా
యిటు రారా

పాట నెం. 9

రచన :
ఆరుద్ర

పాడినవారు :
సుశీల & బృందం

చంద్రకళ – చెలులు

చంద్రకళ : అందాల రాజు వస్తాడు
మందార మాల వేస్తాను
జగమే తథాస్తు అంటుంది
నేడే వివాహమౌతుంది

నుదుట బాసికము నూతన కాంతుల మెరిసే
మదిలో కోరిక మంగళ గీతము పాడే
వేచిన కనులే వేయి వలపులై పూచే
పూచిన వలపుల పులకరించునే మేను

చెలులు : ఓయమ్మా
హాయ్
ఊ ! ఏమంటావ్ ॥అందాల॥

చంద్రకళ : బుగ్గను పెట్టిన నల్లచుక్కతో నవ్వె
సిగ్గు బరువుతో కన్నె వలపు తలవంచె
జడలో కుట్టిన మొగలి పువ్వు దీవించె
జన్మ జన్మకు అతడే నా మగడమ్మా ॥అందాల॥

కాంతారావు	రాజశ్రీ
రాజనాల	ఎల్ విజయలక్ష్మి
పద్మనాభం	బాల సరస్వతి
బాలక్రిష్ణ	వాణిశ్రీ
కె. వి. యస్. శర్మ	పుష్పవల్లి
శోభనబాబు	బేబీ అంజమ్మ

త్యాగరాజు, కోటేశ్వరరావు, ఎ. ఎల్. నారాయణ, వడ్లమాను విశ్వనాథం, ఏ. వి. సుబ్బారావు, పృథ్వీ వెంకటేశ్వర్లు, జె. రాధాకృష్ణమూర్తి, శ్యామలరావు, వీరయ్య, సుశీల, మీనాదేవి, సుధాదేవి, జానకి, రజిత, సరస్వతి, జి. రాజేశ్వరి, సాధన.

—: ప్లేబాక్ గాయకులు :—

ఘంటసాల	పి. సుశీల
మాధవపెద్ది	జానకి
పిఠాపురం	యల్. ఆర్. ఈశ్వరి

ప్రొడ్యూసర్ :

డి. రామానాయుడు

డైరెక్షన్ :

సి. యస్. రావు

ఆంధ్రా, సీడెడ్ :	నైజాం :
విజయ రిలీజ్	**వాణీ రిలీజ్**

శ్రీ గాయత్రి ప్రెస్, విజయవాడ-3.



ప్రతిజ్ఞా పాలన

సాంకేతిక నిపుణులు

కథ, మాటలు : ... సముద్రాల జూనియర్
పాటలు : ...ఆరుద్ర, సముద్రాల జూనియర్, దాశరథి, సి. నారాయణరెడ్డి, కొసరాజు.
కెమేరా : ... అన్నయ్య
సంగీతం : ... వేణు
కళ : ... రాజేంద్రకుమార్
దుస్తులు : ... బి. నారాయణమూర్తి
మేకప్ : ... పోతురాజు, వీరరాజు, సుబ్రహ్మణ్యం.
డ్యాన్సు : ... కె. యస్. రెడ్డి.
ఎడిటింగ్ : ... మార్తాండ్
సాంగ్సు రికార్డింగ్: ... శివరాం, కోటేశ్వరరావు, జె. జె. మాణిక్యం
స్టంట్ : ... పరమశివన్, రాఘవులు.
ప్రొడక్షన్ కంట్రోలర్: ... బి. చెంచు రామయ్య
స్పెషల్ ఎఫెక్ట్సు ... మదన్
అసోసియేట్ డైరెక్టర్స్: ... కె. బాపయ్యా, శేషగిరిరావు.

సహాయకులు

డైరెక్షన్, ఎడిటింగ్ : ... నాగేశ్వరరావు
కెమేరా ... దొమ్మేటి
మేకప్ : ... వెంకట్రావ్
దుస్తులు : ... క్రిష్ణ
కళ : ... దిలీప్ సింగ్
సంగీతం : ... సూర్యం
పబ్లిసిటీ : ... విజయా పబ్లిసిటీస్, విజయవాడ.
స్టూడియో : ... విజయా కంబైన్స్


ప్రతిజ్ఞా పాలన